RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక | The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 45 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | గురువారం 28-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



## తుమ్మిడిహెట్టి వివాదంపై
# చర్చలకు సిద్ధం

- మహారాష్ట్ర సీఎంకు తెలంగాణ సీఎం రేవంత్ లేఖ
- చర్చల కోసం సమయమివ్వాలని లేఖలో విజ్ఞప్తి

**హైదరాబాద్** తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక అడుగు వేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాణహిత నదిపై నిర్మించాలని ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపు వ్యవహారంపై మహారాష్ట్ర సర్కార్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు సీఎం రేవంత్ రెడ్డి తాజాగా అధికారికంగా ఒక లేఖ రాశారు.తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయం ఇవ్వాలని ఆ లేఖలో సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను కోరారు. అందుకు అనుకూలమైన తేదీని తొందరగా ఖరారు చేయాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత – చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాల్సి ఉంది. మొదటి ప్రతిపాదనలో భాగంగా ఈ తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌ను 152 మీటర్ల ఎత్తు నిర్మించాలని భావించారు.2016 ఆగస్ట్ 23వ తేదీన జరిగిన ఇంటర్ స్టేట్ బోర్డు సమావేశంలో తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అవసరమైన అనుమతులకు సహకారం అందిస్తామని కూడా మహారాష్ట్ర సర్కార్ అప్పట్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ఇటీవలె నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం.. ఈ అంశాన్ని పునఃసమీక్షించింది. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణులు ఇచ్చిన సూచనలతో ఒక అంచనాకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తాజాగా లేఖ రాశారు.అందుకే

2లో..



## పోక్సో కేసులో సీన్ రీ-కన్‌స్ట్రక్షన్

- బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- మొయినాబాద్ మండలంలోని ఫామ్‌హౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్
- మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి

**హైదరాబాద్** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలతో పోక్సో కేసులో అరెస్టయిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులు చర్లపల్లి జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. బుధవారం ఉదయం జైలు నుంచి బయటకు తీసుకువచ్చిన పోలీసులు, తొలుత ఆయనకు మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నిందితుడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య విచారణ ప్రక్రియను ప్రారంభించారు. వైద్య పరీక్షల అనంతరం భగీరథ్‌ను పోలీసులు నేరుగా మొయినాబాద్‌లోని ఫాంహౌస్‌కు తరలించారు. ఈ ఫాంహౌస్‌లోనే బాధితురాలిపై అఘాయిత్యం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రక్రియను పూర్తి చేశారు. ఘటన జరిగిన రోజున ఏం జరిగిందనే అంశంపై నిందితుడి నుంచి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. క్రైమ్ సీన్ రీ-కన్స్ట్రక్షన్‌లో భాగంగా క్షుణ్ణంగా సాక్ష్యాధారాలను సేకరించిన పోలీసులు, ఆ తర్వాత ఆయనను కూకట్‌పల్లి డీసీపీ కార్యాలయానికి తీసుకువచ్చారు. తదుపరి విచారణ నిమిత్తం బండి భగీరథ్‌ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం 6:30 గంటల వరకు విచారణ కొనసాగినట్లు సమాచారం. మరో రెండు రోజుల పాటు బండి భగీరథ్‌ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లోనే ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో బాధితురాలి తల్లి చేసిన ఆరోపణలు, సేకరించిన డిజిటల్ సాక్ష్యాధారాలను నిందితుడి ముందు ఉంచి విచారణ కొనసాగించినట్లు సమాచారం. ముఖ్యంగా ఫోన్ డేటా, ఘటన జరిగిన సమయంలో నిందితుడి కదలికలపై పోలీసులు లోతైన ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. డీసీపీ కార్యాలయంలో విచారణ ముగిసిన అనంతరం, నిందితుడిని తిరిగి చర్లపల్లి జైలుకు తరలించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.కస్టడీ విచారణలో భాగంగా కూకట్‌పల్లి డీసీపీ నేతృత్వంలోని బృందం భగీరథ్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది. ముఖ్యంగా, బాధితురాలితో పరిచయం ఎప్పుడు మొదలైంది? అసలు మీ మధ్య గొడవలకు కారణం ఏమిటి? ఆమెను బెదిరించినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజమెంత? అన్న కోణంలో ప్రాథమిక విచారణ సాగుతోంది. అలాగే, మొయినాబాద్ ఫాంహౌస్‌కు ఎందుకు వెళ్లారు? అక్కడ ఆ రోజు ఎవరెవరు ఉన్నారు? అమ్మాయి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు నీ ఫోన్ నుంచే బయటకు వచ్చాయా? అంటూ పోలీసులు ప్రశ్నించే అవకాశం ఉంది.

2లో..

# ఇంటింటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

- తొలిదశలో 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ
- కేంద్రమంత్రితో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్** తెలంగాణలోని ప్రతీ గ్రామంలోని ప్రతీ ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో ఫైబర్ ప్రాజెక్టును అమలు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా చర్చించారు. తొలిదశలో తెలంగాణలోని పలు జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. అదే సమయంలో అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని వెంటనే కుదుర్చుకోవడం పెండింగ్‌లో ఉన్న నిధులను వేగంగా విడుదల చేయడం వంటి అంశాలపై కీలక చర్చలు జరిపారు. ప్రతీ మండలం నుంచి ప్రతీ గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై జ్యోతిరాదిత్య సింధియాతో రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణకు కేంద్రం అన్నివిధాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలోని

2లో..

## త్రిభాషా సూత్రంపై
# సుప్రీంకోర్టులో పిటిషన్

- కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు



న్యూఢిల్లీ ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్‌ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్‌ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది.

త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్‌ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్‌ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

# ప్రధానితో విజయ్ భేటీ

- నిర్మొహమాటంగా కీలక డిమాండ్లు



**న్యూఢిల్లీ** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన జోసెఫ్ విజయ్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. దాదాపు 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించిన విజయ్, వాటిని పరిశీలించాల్సిందిగా ప్రధానమంత్రిని కోరారు. ఇటీవల హాలెండ్ నుంచి పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకొచ్చినందుకు మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు. కావేరీ నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మించతలపెట్టిన మేకెదాటు డ్యామ్ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల తమ రాష్ట్రంలోని దిగువ ప్రాంతాలలో నీటి లభ్యతపై ప్రభావం పడుతుందని విజయ్ ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే, ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని మోదీని అభ్యర్థించారు. జాతీయ గీతం, జాతీయ గేయం రెండింటినీ కలిపి ప్లే చేయాల్సి వచ్చినప్పుడు, వందేమాతరంలోని ఆరు చరణాలను ముందుగా పాడాలని కేంద్ర హోం శాఖ ఈ ఏడాది జనవరిలో ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేయడం గమనార్హం. తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందు వందేమాతరం, జనగణమన చివరిగా తమిళ్ తాయ్ వాళుత్తు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.మేకెదాటు వివాదంపై రెండు రాష్ట్రాల సరిహద్దుకు సమీపంలో కర్ణాటక ప్రభుత్వం ఏకపక్షంగా ఆనకట్ట నిర్మించే ఏ ప్రయత్నమైనా కావేరీ జల ట్రైబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధానితో విజయ్ అన్నారు. అటువంటి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం కాబట్టి, ఆనకట్ట నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని విజయ్ మోదీని కోరారు.మేకెదాటు ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన డీపీఆర్‌ను

2లో..

# రిజిస్ట్రేషన్ల రద్దీకి చెక్

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు



హైదరాబాద్ రాష్ట్రంలో భూముల విలువలను వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నెల 29వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు పని వేళలను ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకూడదని, ఎవరూ ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.'ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం, పారదర్శకత, సౌకర్యం మూడు ప్రధాన లక్ష్యాలు'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని

2లో..

తెలంగాణ వాణి


# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- తెలంగాణా రైతాంగం ఆందోళన చెందొద్దు - కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నాం
- అకాల వర్షాలకు తడిసిన 9,214 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించాం
- రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించబోదు - ఇది రైతుపక్షపాత ప్రభుత్వం - చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఇప్పటి వరకూ 57 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు - 10,097 కోట్ల చెల్లింపులు - 8.15 లక్షల మంది రైతులకు చేకూరిన ప్రయోజనం
- ఇసుక లారీలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్ళింపు - మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి







**హైదరాబాద్: మే 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)** తడిసిన ధాన్యాన్ని తప్ప కుండా కొనుగోలు చేస్తామ ని,రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నా మన్నారు.అకాల వర్షాలకు తడిసిన 9,214 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అకాల వర్షాలు సంభవించడం తో ధాన్యం కొనుగోలు కేంద్రాల లో ఉత్పన్నమయిన పరిణా మాలను సమీక్షించేందుకు గాను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యవసరంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లు, పోలీస్ అధికారులు,రవాణా శాఖాధికారులతో పాటు పౌర సరఫరాల శాఖాధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ తెలంగాణా రాష్ట్ర రైతాంగానికి నష్టం వాటిల్లే ఏ చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకొబోదన్నారు.ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని చివరి గింజ వరకు కొనుగోలు కు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో అదీ రబీ సీజన్ లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించిందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల కు66.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా అందులో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు 10,097 కోట్ల రూపాయలను చెల్లించినట్లు ఆయన వెల్లడిం చారు.దీనివల్ల 8.15 లక్షల మంది రైతులకు లబ్ది చెకూ రుందని ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో తెలంగాణా రాష్ట్రం సరికొత్త రికార్డ్ సృష్టించిందన్నారు.కొనుగోలు చేసిన 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 44.67 లక్షల మెట్రిక్ టన్ను లు సాధారణ రకాల ధాన్యం కాగా 12.33 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని ఆయన వివరించారు.ఇసుక సరఫరా చేసే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్లించి సత్వరమే ధాన్యాన్ని మిల్లుల కు రవాణ చేసేందుకు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందెన్నడూ లేని రీతిలో 8575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తుంటే రాజకీయాల కోసం ప్రతిపక్షా లు ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రి యను రాద్ధాంతం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రైతాంగా నికి ఎక్కడ ఆటంకాలు ఏర్పడ కుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు.వీడియో కాన్ఫ రెన్స్ లో కలెక్టర్,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొన్నారు.



## తుమ్మిడిహెట్టి వివాదంపై చర్చలకు సిద్ధం

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తుపై మరోసారి చర్చ అవసరమని సీఎం రేవంత్ రెడ్డి తన లేఖలో ప్రస్తావించారు. 148 మీటర్ల కంటే కొంత ఎక్కువ ఎఫ్ఆర్ఎల్‌ను పరిశీలించినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని సీఎం రేవంత్ వివరించారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీటిని తెచ్చుకునే వీలు ఉంటుందని లేఖలో ప్రస్తావించారు.

## పోక్సో కేసులో సీన్ రీ-కన్‌స్ట్రక్షన్

వీటితో పాటు, అరెస్టుకు ముందు 9 రోజుల పాటు ఎక్కడ తలదాచుకున్నారు? ఎవరెవరు ఆశ్రయం ఇచ్చారు? అనే అంశాలపై కూడా ఆరా తీస్తున్నారు.మరీ ముఖ్యంగా, "నువ్వు ఏ తప్పూ చేయకపోతే ఫోన్‌లోని డేటా, వాట్సాప్ చాట్‌లను ఎందుకు డిలీట్ చేశావ్?" అనే ప్రశ్నకు నిందితుడి నుంచి స్పష్టమైన సమాధానం రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. రిట్రీవ్ చేసిన డిజిటల్ సాక్ష్యాధారాలను నిందితుడి ముందు ఉంచి విచారణ కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## ప్రధానితో విజయ్ భేటీ

త్వరలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని కర్ణాటక డిప్యూటీ సీఎండీకే శివకుమార్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకించే హక్కు తమిళనాడుకు లేదని కూడా శివకుమార్ అన్నట్లు సమాచారం. కావేరీ జలాలపై తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. మేకెదాటు మరో వివాదానికి కేంద్రంగా మారే అవకాశం ఉంది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ వైమానిక వ్యవస్థల కేంద్రాన్ని తమ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కూడా ప్రధాని మోదీకి విజయ్ మరో అభ్యర్థన చేశారు.

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంగా అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ సజావుగా అమలు చేయడంపై కేంద్రమంత్రి దృష్టికి కొన్ని కీలక అంశాలను సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రామ్ కింద తెలంగాణలో టీ ఫైబర్ ప్రాజెక్టు అమలుపై ముఖ్యమంత్రి కేంద్రమంత్రితో చర్చించారు. తెలంగాణ ఆశిస్తున్న లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తెలంగాణ ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దాని ద్వారా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం తద్వారా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా విస్తృతమైన హై స్పీడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుకోవడానికి వీలుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ విధానం వల్ల టీ ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ ప్రతి గ్రామ పంచాయతీని అనుసంధానిస్తూ రింగ్ ఆర్కిటెక్చర్‌గా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఒక మార్గంలో నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడినా.. ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిరంతరం సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోనున్నారు. దీనివల్ల గ్రామీణ తెలంగాణకు అంతరాయం లేకుండా హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీని పునరుద్ధరించనున్నారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద గ్రామాలను అనుసంధానిస్తూనే భవిష్యత్తు అవసరాలకు సరిపడే ఫైబర్ నెట్ వర్క్ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్రంలోని హై స్పీడ్ నెట్‌వర్క్ అందుతున్న ఇతర ప్రాంతాలకు సమంగా సేవలు అందించవచ్చుని పేర్కొన్నారు.

## రిజిస్ట్రేషన్ల రద్దీకి చెక్

అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రేషన్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే అదనపు సమయంతో పాటు మరిన్ని రోజులు కూడా పని వేళలను పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరిగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి ఎక్కడా ఆలస్యం లేకుండా సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సౌకర్యవంతమైన సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని రాష్ట్ర రిజిస్ట్రేషన్ల ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

## ఎర్రమట్టి దందా

- పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు
- లారీలతో మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నా వ్యాపారస్తులు
- అక్రమ మట్టి తొలకలు పై పలు విమర్శలను

**గోకవరం** మండలంలో అక్రమ మట్టి వ్యాపారం రోజురోజుకీ పెరుగుపోతుంది. తూత్ మంత్రంగా అనుమతులు తీసుకొని కొందరు రాజకీయ నాయకులు పేరు చెప్పి బహిరంగనే మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

రాత్రి పగలు తేడా లేకుండా లారీలతో ఎర్ర మట్టి తరలిస్తున్నారు. ఒకటి రెండు కాదు సుమారు రోజుకే 30 నుండి 50 లారీలు మట్టి వేరే ప్రాంతాలకి అక్రమంగా వెళ్ళిపోతుంది . ఇంత అక్రమంగా మట్టి వ్యాపారం జరుగుతున్న సంబంధించిన రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులు తాను పని తాను చేసుకుంటూ పోదామంటే రాజకీయ నాయకులు ఒత్తిడిలు వస్తున్నట్లు ప్రసారాలు జోరుగా కొనసాగుతున్నాయి.కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమంగా మట్టి తరలింపులు గోకవరంలో జోరుగా జరుగుతున్నాయని పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఇ ప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అక్రమ మట్టి తరలింపులు పైన కఠిన చర్యలు తీసుకొని అడ్డుకట్టు వేయాలని పరువురు కోరుతున్నారు

## మూగజీవాల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రుద్రవరం.**దవేసవిలో మూగజీవాల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఉపాధి ఏపీవో గౌరీ బాయ్ తెలిపారు.

మండలంలోని పేరూరు, రుద్రవరం, నాగులవరం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో నిర్మించిన నీటితొట్లలో నీరు నింపారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ వేసవిలో పశువులు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు మండలంలోని ఆయా గ్రామాలలో 17 నీటి తొట్లు నిర్మించడం జరిగిందని, వేసవి దృష్ట్యా వాటిలో ఉపాధి సిబ్బంది నీరు నింపడం జరిగిందన్నారు. దీంతో వేసవిలో పశువులు మూగజీవాల దాహార్తి తీర్చుకోవడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాలలోని రైతులు గ్రామస్తులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న డాగ్ స్క్వాడ్ ట్రాకర్‌ను "లైకా"ను పరిశీలించిన జిల్లా ఎస్పీసునిత రెడ్డి,



**వనపర్తి.** హైదరాబాద్ పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు చికిత్స లైకా ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక పాత్ర పోషించిన ట్రాకర్×వనపర్తి జిల్లా పోలీసు శాఖలో డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ "లైకా" గత పదేళు ్లగా జిల్లాలో జరిగిన ఎన్నో మర్డర్, దొంగతనం మరియు ఇతర క్లిష్ట కేసుల విచారణలో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.తెలిపారు.డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ "లైకా" అనారోగ్యానికి గురైనందున ఎస్పీ ఆదేశాల మేరకు హైదరాబాద్ మోయినాబాద్‌లోని పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు ప్రత్యేక చికిత్స అందించారు. చికిత్స అనంతరం బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో లైకా ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్‌కు లైకాను మరింత జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం, మందులు అందించాలని సూచించారు. పోలీసు శాఖలో సేవలందిస్తున్న జంతువులు కూడా శాఖకు అమూల్యమైన భాగస్వాములేనని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీసుశాఖలో డాగ్ స్క్వాడ్ విభాగం నిశ్శబ్ద యోధుల్లా పనిచేస్తూ ఎన్నో క్లిష్ట కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా ట్రాకర్ డాగ్ "లైకా" తమ అద్భుతమైన ఘ్రాణశక్తితో నేరస్థులను గుర్తించడం, ఆధారాలను కనుగొనడం, కేసులను త్వరితగతిన పరిష్కరించడంలో పోలీసులకు అపూర్వ సహకారం అందించిందని 'లైకా' గత పదేళ్లుగా వనపర్తి జిల్లా పోలీసు శాఖకు అత్యంత నిబద్ధతతో సేవలందించింది. ఎన్నో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక ఆధారాలను గుర్తించి నేరస్థులను పట్టుకోవడంలో తన ప్రత్యేక ప్రతిభను చాటుకుంది. ఒక పోలీసు సిబ్బంది ఎంత అంకితభావంతో పని చేస్తారో, అంతే విధంగా లైకా కూడా శాఖ పట్ల విశ్వాసంతో సేవలందించింది. పోలీసు శాఖలో సేవలందిస్తున్న "లైకా" ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా మేము పోలీసులతో సమాన బాధ్యతతో వ్యవహరిస్తాము. లైకా త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, రాజేష్ మీనా, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ లు ఉన్నారు

## మహిళా రోగికి చైనా నుంచి రిమోట్ రోబో సర్జరీ

**హైదరాబాద్** చైనాలో ఉన్న వైద్యుడు హైదరాబాద్లోని మహిళ(57) మూత్రనాళానికి తొలిసారి రోబో సహాయంతో శస్త్రచికిత్స చేశారు. దాదాపు 3,900 కి.మీ. (వైమానిక) దూరంలో ఉన్నా... అధునాతన సాంకేతికత సాయంతో చేసిన ఈ రోబోటిక్ సర్జరీ వైద్యరంగంలో కొత్తదారులకు తలుపులు తెరిచింది. సంబంధిత వివరాలను హైదరాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ(ఏఐఎన్ఐయూ) బంజారాహిల్స్ ఎండీ, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్ వెల్లడించారు. హైదరాబాద్కు చెందిన మహిళకు మూత్రనాళం ఇరుకుగా మారడంతో మూత్ర విసర్జనలో తరచూ ఇబ్బంది పడుతున్నారు. గతంలో స్టెంటింగ్ ద్వారా తాత్కాలిక ఉపశమనం కల్పించినా, సమస్య పునరావృతమైంది. పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం... సాధారణ మూత్ర ప్రవాహాన్ని పునరుద్ధరించడానికి యాంటీ రిఫ్లక్స్ యూరెటరిక్ ఇంప్లాంటేషన్ చేయాలని నిర్ణయించింది. రోబోటిక్ టెలిసర్జరీపై జరిగిన ఓ కాన్ఫరెన్స్ కోసం చైనాలోని వూహాన్ నగరానికి వెళ్లిన ఏఐఎనీయూ వైద్యుడు డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్... అక్కడి నుంచే హైదరాబాద్లో ఉన్న తమ రోగికి రోబో సాయంతో సర్జరీ చేసేందుకు సిద్ధమయ్యారు. "5జీతో అనుసంధానమైన రోబోటిక్ సాంకేతికతను ఉపయోగించి 100 మిల్లీ సెకన్ల కంటే తక్కువ లాటెన్సీ (అక్కడి నుంచి ఇక్కడికి సిగ్నల్స్ చేరే సమయం)తో ఈ నెల 18న సర్జరీని రియల్టైంలో పూర్తిచేశాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. రోగి సమ్మతితోపాటు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకున్నాం. తర్వాత వూహాన్లోని టోంగ్జీ ఆసుపత్రిలో ఒక వైద్య బృందాన్ని, హైదరాబాద్లోని ఏఐఎనీ? ఆసుపత్రిలో మరో నిపుణుల బృందాన్ని సిద్ధంగా ఉంచాం. ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే హైదరాబాద్లోని వైద్యులు సర్జరీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశాం. తొలుత హైదరాబాద్లోని రోగి దగ్గర రోబో చేతులు, హెచ్ఎ 3డీ కెమెరాలు అమర్చాం.

## కొలిమిగుండ్లలో మొదటి రోజు టిడిపి మహానాడు కార్యక్రమం విజయవంతం...

**కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల మండలంలో రెండు చోట్ల నిర్వహించిన క్లస్టర్లలో టిడిపి మహానాడు 2026 విజయవంతమైందని టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మీరెడ్డి సంయుక్తంగా కలిసి బుధవారం నాడు తెలియజేశారు. ముందుగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహానాడు కార్యక్రమాన్ని కిలకించడానికి రెండు చోట్ల డిజిటల్ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. మొదటిరోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టిడిపి మండల అధ్యక్షుడు మూల రామేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మీరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, వెంకట మల్లారెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, అంబటి ప్రకాశ్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, మూల శివారెడ్డి, సూరి, వెంకటేశ్వర్లు, తోట అమర్నాథరెడ్డి, తోట నాగమల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, బాయికాటి బ్రదర్స్, రఘురామిరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, పల్లె వెంకటేశ్వర రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, రవి ప్రకాశ్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లోకేపల్లె మధు ప్రసాద్ రెడ్డి, అందే రాము, రవికుమార్, చంద్ర, మందా విజయ్, కమ్మవారిపల్లె వెంకటేశ్వరరావు, పెద్ద వెంతుర్ల చెన్నారెడ్డి, ఎర్రగుడి రాజగోపాల్, నిమ్మకాయల దస్తగిరి, వేణు యాదవ్, చిన్నపరెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు కార్యక్రమం

- మహానాడు కార్యక్రమానికి బద్వేల్ ఇంచార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వర్గీయులు దూరం.
- మహానాడుకు దూరంగా బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ ఇంచార్జి రితేష్ రెడ్డి

**బద్వేలు** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల, కలసపాడు, కాశి నాయన, బి కోడూరు మండలాల్లో ఘనంగా మొదటిరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని సిసిఆర్ కాంప్లెక్స్ లో తెలుగుదేశం పార్టీ నాయకుడు చెరుకూరి రవికుమార్ అధ్యక్షతన మరియు టేకురుపేట గ్రామంలో నగిరి భైరవ ప్రసాద్ అధ్యక్షతన, అలాగే కలసపాడు మండలంలో మండల డీసీసీ బ్యాంక్ చైర్మన్ కల్లూరి దుగ్గిరెడ్డి అధ్యక్షతన మరియు కాశినాయన మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి వెంకటరెడ్డి అధ్యక్షతన అలాగే సావిశెట్టిపల్లె గ్రామంలో దేవి రెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన మరియు బి కోడూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి అధ్యక్షతన మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహానాడులో అధిష్టాన నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ప్రజలకు చేరువుగా తెలియ చెప్పేందుకు భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు .నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ మహానాడు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఈ మహానాడు కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వర్గీయులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొకపోవడం గమనార్హం.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి



## రైతులకు ఇబ్బంది ల్లేకుండా

# కొనుగోలు పూర్తి చేయాలి

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన.**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల మే 27 (తెలంగాణ వాణి)** రైస్ మిల్లర్లు, లారీ ఓనర్లతో మాట్లాడి సరైన సమయంలో ధాన్యం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అకాల వర్షానికి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నా రు. కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన ఏకిన్ పూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు రైతులతో కలిసి మాట్లాడారు. అనంతరం రైస్ మిల్లలతో లారీ ఓనర్లతో మాట్లాడి సరైన సమయంలో ధాన్యం తూకం వేయాలని తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అకాల వర్షానికి ధాన్యం పడితే అలాంటి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలిం చాలని, రైతులకు ఇబ్బంది ల్లేకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన ధాన్యాన్ని అన్లోడ్ చేసి వాహనాలను పంపించాలని సంబంధిత అధికారులను కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి, కోరుట్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు లు ఏలేటి మహిపాల్ రెడ్డి, రైతులు లక్ష్మణ్, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదిత రులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 563 నిర్మాణంపై సమీక్ష



కరీంనగర్:మే 27 (తెలంగాణ వాణి) వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారి 563 నిర్మాణంలో సమస్యలు పరిష్కరిస్తూ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల ను,ఆర్డీవోను ఆదేశించారు. జాతీయ రహదారి 563 నిర్మాణం అంశమై ఎన్ హెచ్ ఏ ఐ,రెవెన్యూ అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో సమావేశం నిర్వహించా రు.నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎదురవు తున్న ఇబ్బందులను గురించి విచారించారు. నూరు శాతం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈదుల గట్టపెల్లి గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణ సాధ్యసా ధ్యాలను పరిశీలించాలని, గట్టుదుద్దెనపల్లి గ్రామం వద్ద డ్రైనేజీ నిర్మాణం, భూ సేకరణ తదితర అంశాలపై చర్చించారు. నిర్మాణంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల ను పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. సమావేశంలో ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు సంచాలకులు భరద్వాజ్, ఆర్డిఓ కె.మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్యను అభినందించిన ఆదర్శ్ రెడ్డి



పటాన్ చెరు, మే 27, (తెలంగాణ వాణి రిపోర్టర్) శ్రీలంకలో నిర్వహించిన "మాస్టర్స్ అథ్లెటిక్స్ శ్రీలంక 12వ వార్షిక ఛాంపియన్‌షిప్--2026" పోటీల్లో పలు పతకాలు సాధించిన విద్యుత్‌నగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ పెద ముత్తని బాలయ్యను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి అభినందించారు. కొలంబోలోని సుగతదాస స్టేడియంలో జరిగిన పోటీల్లో 70 ప్లస్ పురుషుల విభాగంలో బాలయ్య డిస్కస్ త్రో, జావెలిన్ త్రో విభాగాల్లో రజత పతకాలు, హామర్ త్రోలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా బాలయ్య బుధవారం ఆదర్శ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి గుర్తింపు తీసుకురావడం ఆనందంగా ఉందని ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బాలయ్య విజయంపై స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రొయ్యూరు గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం,మే27(తెలంగాణ వాణి):ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన డోంగిరి శివమణి ప్రమాదవశాత్తు క్రింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, రొయ్యూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్,శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగోర్ల పోచయ్యలు బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అలాగే రొయ్యూరు గ్రామపంచాయతీకి చెందిన సలమ్మ (65) పింఛన్ తీసుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా రోడ్డు దాటే సమయంలో వడదెబ్బ తగిలి మృతి చెందిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన సహాయం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్,శంకరాజ్‌పల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ్‌కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు,వార్డు సభ్యులు గజ్జల అంకుల్,జోడే నర్సయ్య,సోదరి శేఖర్,ఇనుగుల హరీష్,దెబ్బ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమ న్యాయం: నీలం మధు ముదిరాజ్

**- మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్**

**- శ్వేతను శాలువాతో సత్కరించి, అభినందించిన కాంగ్రెస్ నేత నీలం మధు**



**పటాన్ చెరు, మే 27, (తెలంగాణ వాణి రిపోర్టర్)** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, బహుజన ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వారసత్వాన్ని గౌరవిస్తూ, ఆమె మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నూతనంగా నియమితులైన మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత బుధవారం చిట్కుల్ లోని ఆయన కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, మిఠాయి తినిపించి నీలం మధు ఘనంగా సత్కరించి అభినందించారు, ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు, సాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియాడారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా అభిప్రాయపడ్డారు.అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూతనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చిట్యాల శ్వేత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను అభినందించిన నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ.. చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా గతంలో చిట్కుల్ లో ఏర్పాటు చేసిన ఐలమ్మ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు, రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలుపై ఆరోపణలు చేయవద్దు

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రతి గింజ కొంటుంది**

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుంది**

**- ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న**



**ఏటూరునాగారం,మే27(తెలంగాణ వాణి):** ములుగు జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ బీఆర్ఎస్ జిల్లా నాయకులు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. బుధవారం ఉదయం ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,సర్పంచ్‌లు కావిరి అర్జున్,దేవులపల్లి విజయ్ కుమార్ తదితరులు సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగిస్తోందన్నారు. ప్రస్తుతం కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికంగా ఉండటంతో కొంత ప్రాంతాల్లో లారీల కొరత కారణంగా రవాణాలో స్వల్ప ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం వెంటనే స్పందిస్తూ ధాన్యం తరలింపుకు చర్యలు చేపడుతోందన్నారు.ఈ చిన్న సమస్యలను ప్రతిపక్ష నాయకులు రాజకీయ లబ్ధి కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, రైతుల మేలు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.అలాగే గతంలో రైతుల చేతులకు బేడీలు వేసిన ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, రైతుల సమస్యలపై మాట్లాడే ముందు ప్రతిపక్ష నాయకులు తమ పాలనను గుర్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,ఐకేపీ సిబ్బంది మరియు రోహీర్ సర్పంచ్ కావిరి అర్జున్ శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయికుమార్ జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొడగొర్ల పోచయ్య,యూత్ జిల్లా ఉప అధ్యక్షుడు సర్వ అక్షిత్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ దొంగిరి మధుబాబు వార్డు సభ్యులు గజ్జల అంకుల్ జోడే నర్సయ్య సోదరి శేఖర్ ఇనుగుల హరీష్ దెబ్బ దుర్గయ్య . పోలబోయిన్ గోపాల్,కుదురుపాక శ్రీనివాస్,అల్లంల సమ్మయ్య.
తదితరులు పాలుగోన్నారు

## ఆదివాసీలారా తరలిరండి 'పోరు కేక'తో మన జాతి భవిష్యత్తు మార్చుకుందాం

**- తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు వాసం.ముసలయ్య**



చర్ల, మే 27 (తెలంగాణ వాణి) చర్ల మండలం సుబ్బంపేట గ్రామం లో బుధవారం ఆదివాసీ ప్రజల తో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వాసం. ముసలయ్య మాట్లాడుతూ లంబాడాలు మాన జాతి కి చేస్తున్న అన్యాయన్ని వివరిస్తూ ఆనాటి ప్రభుత్వం 1976 లో లంబాడలను కలిపి మన జాతి రిజర్వేషన్ అంత థోచుకొని తింటున్నారని అన్నారు. జూన్ 3న జరిగే ఆదివాసీ పోరుకేక మాన జాతి భవిష్యత్ ను నిర్ణయిస్తుందని, అందుకే పెద్ద ఎత్తున ప్రజలు తలరీరవాలని పిలుపునిచ్చారు. మన ఏజెన్సీ హక్కులను కూడా కలరాస్తున్నారని ఏజెన్సీ నుంచి లంబాడిలను తరిమికొట్టే ఉద్యమం లో పార్టీలను పక్కన పెట్టి జాతి భవిష్యత్ కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. మన ఏజెన్సీ లో కూడ విచ్చలవిడిగా వలసలు మొదలై ఏజెన్సీ హక్కులు కలరస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ఈ అక్రమ వలసలు అరికట్టాలంటే జూన్ 3న జరిగే పోరు కేక ను ఆదివాసి నాయకులు ప్రజలు అందరూ భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కారం. నాగేశ్వరావు, సత్యవతి, కాక. రమణ, కాక. పావని, వసంత కుమారి, సుశీల, చిన్నక్క, ముసలమ్మా, యాలం.సరోజని పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు సత్వరమే పూర్తి చేయాలి

**- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**

**- కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్/రామడుగు:మే 27 (తెలంగాణ వాణి) రామడుగు మండలం వన్నారం గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు.కొనుగోలు ప్రక్రియ పురోగతిని పరిశీలించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంగళవారం రాత్రి రాత్రి కురిసిన వర్షాల నేపథ్యంలో ధాన్యం తడిసిందా, ఏమైనా నష్టం జరిగిందా అని రైతులతో మాట్లాడి ఆరా తీశారు. అలాగే టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తడవలేదని,ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని సౌకర్యా లు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్, తహసీల్దార్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో

# తడిసినా ధాన్యం కొంటాం

**- రైతులకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ భరోసా**

**- మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యమైతే చర్యలు**

**- రవాణా సమస్యల పరిష్కారానికి పోలీసు, రవాణా శాఖల సమన్వయంలి**

**- ఎస్పీ కే. నరసింహతో కలిసి కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ**



సూర్యాపేట జిల్లా మే 27 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లాలోని ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ, ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జిల్లా ఎస్పీ కే. నరసింహతో కలిసి ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని పివైఆర్ రైస్ మిల్లును, ఏపూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు తీరును, తూకాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు ధాన్యం కొనుగోళ్లలో ప్రధానంగా ఎదురవుతున్న లారీల కొరత, హమాలీల ఇబ్బందులు మరియు అన్‌లోడింగ్ ఆలస్యం వంటి సమస్యలను గుర్తించామని, వాటి పరిష్కారానికి యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యపు రవాణాకు మళ్లించడం జరుగుతుందని, ప్రతి రైస్ మిల్లుకు ఒక ప్రత్యేక ఇన్‌ఛార్జ్ నియామకం, అదనపు హమాలీల ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుత అకాల వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అలర్ట్ మెకానిజం'సిద్ధం చేసిందని కలెక్టర్ తెలిపారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిస్తే రైతులు అస్సలు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని వెంటనే గుర్తించి, బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుందని. రైతులకు నష్టం జరగనివ్వమని కలెక్టర్ అన్నారు.రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆత్మకూర్ (ఎస్) తహసిల్దార్ హామీన్ సింగ్, ఎంపీడీవో అసీం అలీ, ఏవో దివ్య ఇతర స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో మండల మహా సభ ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ఎల్లారెడ్డి మే 27 (తెలంగాణ వాణి) ఎల్లారెడ్డి మండల మహా సభ ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక కార్యక్రమనికి ముఖ్య అతీతిగా మార్కెట్ కమిటీ అధ్యక్షులు రజిత వెంకట్ రామ్ రెడ్డి మరియు ఎంపీవో ప్రకాష్ మరియు ఎస్ బి ఐ మేనేజర్ రమేష్ ఈ యొక్క కార్యక్రమనికి హాజరు అయి మండలంలోని బెస్ట్ వి ఓ మరియు బెస్ట్ వి ఓ ఏ ను సన్మానం తో అభినందించడం జరిగింది. అనంతరం వారి చేతుల మీదుగా బ్యాంకు ఋణలు 6 కోట్ల 55 లక్షల చెక్ మహిళా సంఘాలకు అందచేశారు అదేవిదంగా గ్రామ సంఘాల ప్యాడి కమిషన్ 30,84,756 చెక్కులు అందించారు. మరియు ఫామ్ యూనిట్ లో భాగంగా పామ్ బెనిఫిషర్ గార్కి షాప్ కట్టర్ అందిచడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లోమండల సమాఖ్య ఓ బి లు,ఏపీఎం రామ్ నారాయణ గౌడ్ మరియు సిబ్బంది ఏం ఎస్ అకౌంట్ టెంట్ మహేష్ మరియు వి ఓ ఏ లు మరియు వి ఓ ఓ బి లు పాల్గొన్నారు.

# ఫోర్జరీ పత్రాలతో భూమి కబ్జా చేశారు

**- తాహాశిల్దారును ఆశ్రయించిన బాధిత కుటుంబం**



మణుగూరు, మే 27 (తెలంగాణ వాణి) మణుగూరు గండి మొత్త వాగు పక్కన ఉన్న భూములను ఫోర్జరీ పత్రాలతో అక్రమ కబ్జా చేస్తున్నారంటూ సమితిసింగారం పంచాయతీ పరిధి వాగుమల్లారం గ్రామంలోని ఓ కుటుంబం స్థానిక తహసీల్దార్‌ను ఆశ్రయించింది. సర్వే నంబర్ 36/39లో ఉన్న వారి వంశపారంపర్య పట్టా భూమిని తమ అనుమతిలేకుండా అమ్మకానికి పెట్టినట్లు, ఫిర్యాదు దాఖలు చేశారు బాధితులు. బాధితుడు ఎస్.కే. ఆశ్వక్ తెలిపారు-- వారి నాన్న యాకుబ్ అలీ (లేట్) పేరైన ఆ భూమి పైన తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి సంతకాలను ఫోర్జరీ చేయించిన తర్వాత ఇతరులకు మంజూరు చేసినట్టు ఆరోపణలున్నాయి. ఈ కారణంగా వారి కుటుంబం భూమి కోల్పోతున్న ప్రమాదం ఎదుర్కొంటోంది అని ఆయన అన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి సమర్పించిన వినతి పత్రంలో అసలు రికార్డులు, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించి పూర్తి స్థాయి విచారణ జరిపాలని కోరారు. ఇటీవల రెవెన్యూ శాఖ అధికారులు అనేక కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు గ్రామసమావేశాల్లో సమాచారం వచ్చింది. వివాద స్థలానికి సమీపంలో ఉన్న పాత దర్గా భూమి కూడా ఇప్పుడు సందేహాల కరబరులకు పవిత్ర స్థలాల సంబంధిం చినపుడే చర్చనీయాంశంగా మారింది. స్థానికుల వివరాలపై ఆధారంగా దర్గా భూములపై కూడా ఫిర్యాదులు వచ్చే అవకాశముందని గ్రామస్థులలో గుసగుసుందని సమాచారం అందింది. ఇందుకు సంబంధించి కూడా రికార్డుల్లో మార్పులు జరిగాయా అనే బాధితుల సందేహం నెలకొంది. గ్రామస్థులు, స్థానిక నాయకులు, సంఘాలు వారు రెవెన్యూ అధికారులకు సమగ్ర, పారదర్శక విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఎవరు అసలైన యజమానులు, ఫోర్జరీ పత్రాలు ఎలా తయారయ్యాయో, భూముల రికార్డుల్లో ఏవైనా మార్పులు జరిగినాయా---ఈ ప్రశ్నలకు సమాధానం అవసరమని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు దర్యాప్తు పూర్తిచేసిన తర్వాతే నిజాలు బయటపడతాయని స్థానిక రాజకీయాంశాలు, ఆస్తి హక్కుల విషయంలో తేలికపాటి నిర్ణయాలు తీసుకోవద్దని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారం గ్రామీణ ప్రాంతాల్లో ఫోర్జరీ పత్రాలతో భూకబ్జాలు పెరుగుతున్న సందర్భాల్లో వెలుగుచూసినందున స్థానికంగా మరింత చర్చలకు దారితీయడం గమనార్హం. విచారణ ఫలితాలే తుది నిర్ణయం ప్రకటిస్తాయని సంబంధిత శాఖనుంచి అధికారిక ప్రకటన కోసం ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## మెప్మా ఉద్యమ రిజిస్ట్రేషన్ క్యాంప్ ప్రారంభం



ఎల్లారెడ్డి మే 27 (తెలంగాణ వాణి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఉద్యమ రిజిస్ట్రేషన్ ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ హాజరై మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెప్మా టీఎంసీ రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి సంఘానికి చెందిన ప్రతి సభ్యురాలు తప్పనిసరిగా ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఉద్యమ రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే క్యాంప్‌లో మహిళల ఆధార్, మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతా, ఈ-కేవైసీ, ఆన్‌లైన్ డేటా నమోదు వంటి వివరాలను పరిశీలించి నమోదు ప్రక్రియ చేపట్టారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, సంఘ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్



మందమర్రి, మే27 (తెలంగాణ వాణి) పట్టణంలో కంగన్ హాల్ వ్యాపారం నిర్వహిస్తున్న బుర్ర శ్రీనివాస్ గౌడ్ తన రొండో కుమారుడు నమిత్ ఎండ తీవ్రతను తట్టుకోలేక వడదెబ్బ కారణంగా తీవ్ర జ్వరంతో అకస్మాత్తుగా మరణించారు, ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా అవసరం లేకుండా ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి, ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**- రైతులు దళారులను నమ్మవద్దు**

**- సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు**



కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు స్పష్టం చేశారు. మంగళవారం చుంచుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరూ దళారులకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2369, సన్న రకాలకు రూ. 2389 చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు కొత్తగూడెం సహకార సంఘ పరిధిలోని 10 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 99 లారీలలో 17,500 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సంక్షేమమే ముఖ్యం

**- సర్పంచ్ కౌడగాని రాజేష్**

**- ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి**

**- సర్పంచ్ నీ అభినందించిన గ్రామస్తులు**



కమలాపూర్, మే 27 (తెలంగాణ వాణి) కమలాపూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ గ్రామ అభివృద్ధి మరియు గ్రామ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నాడని ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు రాజేష్ మజ్జిగ ప్యాకిట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. మధ్యాహ్నం పూట బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రాకూడదని ఆయన అన్నారు. ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను చూసి స్పందించిన రాజేష్ సుమారు 100 మంది ఉపాధి హామీ కులాలకు తన సొంత ఖర్చులతో మజ్జిగ ప్యాకిట్స్ పంపిణి చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా ఊరి గ్రామ ప్రజల సంక్షేమం కోసం పని చేసే సర్పంచ్ రాజేష్ అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## అటవీ, రెవెన్యూ సమస్యలపై సమగ్ర సమీక్ష

**- గిరిజన సంక్షేమమే మొదటి ప్రాధాన్యం : ఎమ్మెల్యే తెల్లం**



భద్రాచలం, 27 మే (తెలంగాణ వాణి) సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించిన అటవీ-రెవెన్యూ సమస్యల సమీక్ష సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎదురుకోబడుతున్న భూ, రెవెన్యూ ,మౌలిక వసతి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృత చర్చలే జరిగాయి. సమీక్షలో ముఖ్యంగా భూ హక్కుల సమస్యలు, పోడు భూములకు సంబంధించి వివాదాలు, సాగుభూముల పట్టాలు, అటవీ భూముల పరిరక్షణ, రెవెన్యూ రికార్డుల సవరణలు, గ్రామస్థాయి ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు , గిరిజన నేతలతో సమస్యలు చర్చించడంపై దృష్టి పెట్టారు. ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ప్రజల సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని, అధికారులతో సమన్వయంగా కార్యాచరణ కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ: "గిరిజన ప్రాంత ప్రజలు అధికారాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకుండా సమస్యలు పరిష్కారం పొందాలి. పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు తాగునీటి లాగే చేరేలా చూడాలి" అన్నారు. అంతగా, గ్రామాలలో రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్, ఆరోగ్య సేవలు, విద్యాసదుపాయాలు మరియు గృహ నిర్మాణాల పనులు వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అధికారులును గిరిజన ప్రాంతాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు, రెవెన్యూ రికార్డుల సవరణలను త్వరగా పూర్తి చేసి భూ వివాదాల పరిష్కారం కోసం సమర్ధ నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. అలాగే అటవీ భూముల పరిరక్షణతో పాటు పోడు వ్యవహారాలపై స్పష్టమైన విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సమావేశానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐటిడిఎ పీవో రాహుల్, కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్, రేవెన్యూ, అటవీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్లాల్ నెహ్రు

# వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి)**భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గయ పండిత్ జవహర్లాల్ నెహ్రూ గారి 62వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగానిర్వహించారు. సుజాతనగర్ సెంటర్ లోగల పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడంలో భారతదేశం అభివృద్ధి చెందడం ఒక ముఖ్య పాత్ర పోషించిన జవహర్లాల్ నెహ్రూను ఎప్పటికీ ఈ దేశ ప్రజలు మర్చిపోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చి రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి లో శెట్టి నాగార్జున, జిల్లా యువజన నాయకులు ఎస్ కే అబిద్, మడిపల్లి శ్రీనివాసరావు, గురజాల సీతయ్య, చిట్లూరి సుధీర్, కుమార్,ఉప్పనపల్లి శ్రీనివాస్, ఉప్పనపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### తీవ్రమైన ఎండలలో విద్యార్థులకు

# క్లాసులు నిర్వహించవద్దు

**- తరగతులు నిర్వహించే ప్రైవేటు యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**

**- పీడీఎస్ యు, పి వై ఎల్ నేతల డిమాండ్**



**కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి)** విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించి నప్పటికి కొన్ని ప్రైవేటు యజమాన్యాలు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని ఇలా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు, పి వై ఎల్ నాయకులు డమూర కేష్, లిక్కి నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎండల తీవ్రతను గుర్తించి క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవేట్ విద్యారంగంలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ నిబంధనలో ఉల్లంఘిస్తూ మండుటెండలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు యజమాన్యాలపై విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండుటెండలు ఉదయం పది దాటినంక బయటకు వచ్చే పరిస్థితి లేదని అలాంటి తరుణంలో భావిభారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులకు తరగతులు నిర్వహించడం వారి ప్రాణాలకు ప్రమాదం అని వారన్నారు. అలాగే ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురాకపోతే పేద, మధ్య తరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్ష లా మారుతుందని వారు అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోహిత్, సాయి రోహిత్, రాజేష్, జీవన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడమే నరేంద్ర మోడీ ధ్యేయం

**- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి పిలుపు**



కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి) వ్యవసాయ రంగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసమే నూతన చట్టాలను తీసుకొస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్ర రెడ్డి ఆరోపించారు. బుధవారంలక్ష్మీదేవి పల్లి మండలం మహాసభ మర్రిగూడెంలో ఉప్పరపోయిన రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన మహా సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ వచ్చాక వ్యవసాయ రంగాన్ని టార్గెట్ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని మొత్తంగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈరోజు భారతదేశంలో మనం పండించే పంటలకు మద్దతు ధర లేదని, పెట్టుబడులు 30 శాతం కు పైగా పెరుగుతుంటే మద్దతు ధర లు ఐదు శాతం కూడా పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరల ఊసే లేదని,భూసారంపై రైతులకు అవగాహన కల్పించడం లేదని వ్యాఖ్యానించారు. ఏ భూమిలో ఎంత పంట వేయాలి? దేశ అవసరాలకు ఏ యే పంటలు ఎంత అవసరం? ప్రణాళిక లేదని ఆరోపించారు. నరేంద్ర మోడీ అమెరికా చెప్పినట్టుగా వింటూ మన రైతులకు మరణ శాసనశీ రాస్తున్నాడని విమర్శించారు. దేశంలో రైతులు, గిట్టుబాటు ధర లేక, మద్దతు ధర కూడా చేతికి అందకుండా అనేక సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు పండించిన పంటలు తడిసి మార్కెట్లో నిలువ చేసుకునే అవకాశంలేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వలన దళారీలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వమే కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు లేవని, మద్దతు ధర లేదని, దళారీలను పెంచి పోషిస్తున్నారని వారన్నారు. తక్షణమే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ మహాసభకు ముందుగా కురుసం బుచ్చయ్య జెండా ఆవిష్కరించారు. అమరవీరులకు సంతాప తీర్మానం కామ్రేడ్ ఉప్పర పోయిన రామ్మూర్తి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కత్తి రాములమ్మ, సుగుణ, గుమ్మడి మారయ్య, నరసయ్య, ఎడమ, పండు, రాధా, రమ, తాటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమట్టి దందా

**- పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు**

**- లారీలతో మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నా వ్యాపారస్తులు**

**- అక్రమ మట్టి తొలకలు పై పలు విమర్శలను**

**గోకవరం** మండలంలో అక్రమ మట్టి వ్యాపారం రోజురోజుకీ పెరుగుపోతుంది. తూత్ మంత్రంగా అనుమతులు తీసుకొని కొందరు రాజకీయ నాయకులు పేరు చెప్పి బహిరంగనే మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా లారీలతో ఎర్ర మట్టి తరలిస్తున్నారు. ఒకటి రెండు కాదు సుమారు రోజుకే 30 నుండి 50 లారీలు మట్టి వేరే ప్రాంతాలకి అక్రమంగా వెళ్ళిపోతుంది . ఇంత అక్రమంగా మట్టి వ్యాపారం జరుగుతున్న సంబంధించిన రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులు తాను పని తాను చేసుకుంటూ పోదామంటే రాజకీయ నాయకులు ఒత్తిడిలు వస్తున్నట్లు ప్రసారాలు జోరుగా కొనసాగుతున్నాయి. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమంగా మట్టి తరలింపులు గోకవరంలో జోరుగా జరుగుతున్నాయని పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఇ ప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అక్రమ మట్టి తరలింపులు పైన కఠిన చర్యలు తీసుకొని అడ్డుకట్టు వేయాలని పరువురు కోరుతున్నారు

# "బ్రహ్మగిరి" పంచాయితీలో కొలిక్కిరాని అక్రమ తెల్ల రేషన్ కార్డుల వ్యవహారం

- విచారణలో జాప్యంపై అనుమానాలు
- మాకేమి కాదంటున్న అక్రమ కార్డ్ దారులు
- అక్రమ తెల్ల రేషన్ కార్డులను తక్షణమే రద్దు చేయాలని?

వై ఎఫ్ డి ఆర్ అధ్యక్షురాలు "బేబీ" డిమాండ్


తెలంగాణ వాణి

ఇదేమి చోద్యం రామా?!

అర్హతలేని వారికి తెల్ల రేషన్ కార్డులు
వేలల్లో జీతాలు ప్రభుత్వానికి నష్టం
ఈదేమి పని రాము!

epaper.telanganavanidaily.com
04 Apr 2026 - Page 1

నాగర్‌కర్నూల్/ కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి) గత నెలలో "తెలంగాణ వాణి" దిన పత్రిక ద్వారా వెలుగులోకి వచ్చిన ఇదేమి చోద్యం రామా "తెల్ల రేషన్ కార్డుల అక్రమాల వ్యవహారం ఇప్పటికీ చర్చనీయాంశంగానే మారింది. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం బ్రహ్మగిరి పంచాయితీలో తెల్ల రేషన్ కార్డుల కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగినట్లు "తెలంగాణ వాణి" దిన పత్రిక వెలుగులోకి తీసుకువచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ వ్యవహారంపై వైఎఫ్‌డీఆర్ అధ్యక్షురాలు బేబీ , సంబంధిత ఆధారాలతో జిల్లా సివిల్ సప్లైస్ అధికారికి గతంలోనే లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె ఫిర్యాదు ప్రకారం, శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల్లో ఆర్టిజన్లుగా పనిచేస్తూ వేలల్లో జీతాలు పొందుతున్న కొందరు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నారని ఆరోపించారు. కవిడి దేవిరాము, ఎడ్ల మల్లికార్జున, ఎడ్ల వెంకటయ్యల పేర్లను ప్రస్తావిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, తక్షణ విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అమ్రాబాద్ తహసీల్దారుకు గత నెలలోనే ఆదేశాలు జారీ చేసినారు.అయితే సుమారు యాభై రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు విచారణ నివేదికను పై అధికారులకు పంపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. బ్రహ్మగిరి పంచాయితీలో వందల సంఖ్యలో అక్రమ తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, వాటిలో చాలావరకు శ్రీశైలం జల విద్యుత్ కేంద్రం లో పనిచేస్తున్న ఉద్యోగుల పేర్లపై ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.విశ్వసనీయ సమాచారం ప్రకారం, కొందరు ఉద్యోగులు భారీ మొత్తంలో లంచాలు ఇచ్చి విచారణ ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. "మాకేం కాదు.. మమ్మల్ని ఎవరు టచ్ చేయలేరు" అంటూ అక్రమ రేషన్ కార్డులు కలిగిన కొందరు ఉద్యోగులు బహిరంగంగానే సవాల్ చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో అధికారులకు, అక్రమాలకు పాల్పడుతున్న వారికీ మధ్య సంబంధాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంపై స్పందించిన యూత్ ఫోరం ఫర్ డెమోక్రటిక్ రైట్స్ అధ్యక్షురాలు పీబేబీ మాట్లాడుతూ, ఈ అంశాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇది కేవలం ఆరంభమేనని, ఇంకా వందల సంఖ్యలో అక్రమ తెల్ల రేషన్ కార్డులు బ్రహ్మగిరి పంచాయితీలో ఉన్నాయని ఆరోపించారు. వాటికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే అధికారులకు అందజేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ తెల్ల రేషన్ కార్డులను రద్దు చేసి, నిజమైన అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా
# కొనుగోలు చేస్తాం

- కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్
- కొండనాగుల వరి కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ
- టార్పాలిన్లు, గన్నీ సంచులు సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశం



**అచ్చంపేట , మే 27(తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి )** అకాల వర్షాలతో తడిసిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి తడిసిన వరిని కూడా కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో రైతు వేదిక వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడవడంతో రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ నేరుగా కొనుగోలు కేంద్రానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని, ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు నష్టం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్యం సహించం

- పీహెచ్‌సీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- బల్మూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్




**అచ్చంపేట , మే 27(తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి ):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని బల్మూర్ మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్,బుధవారంఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఎన్ఎం కిట్‌ను ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్, అందులో ఉన్న వైద్య పరికరాలు, మందులు, అత్యవసర సేవలకు వినియోగించే సామగ్రి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాము కాటు, కుక్కకాటు వ్యాక్సిన్లు, చిన్నారుల టీకాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వైద్యులు సమయానికి అందుబాటులో ఉంటున్నారా, మందులు సరిపడా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం సహించబోమని వైద్య అధికారులను హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ తనిఖీలో అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
# ఎమ్మెల్యే వంశీకృష్ణ

- మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అచ్చంపేట, మే 27(తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి ):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 13వ వార్డు వలపట్ల కాలనీకి చెందిన మున్సిపల్ కార్యాలయం లో నీటి సరఫరా విభాగం లో పని చేస్తున్న ఉల్పర ధర్మేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం ధర్మేందర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, మార్కెట్ కమిటీ సభ్యులు రజిత, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజానికి బక్రీద్ శుభాకాంక్షలు :ఎంపీ రవిచంద్ర



**హైదరాబాద్:మే 27 (తెలంగాణ వాణి)** బక్రీద్ పండుగ (ఈద్-ఉల్- అధా) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం జరుపుకునే ప్రధానమైన పండుగల్లో ఒకటైన బక్రీద్ త్యాగానికి,భక్తి విశ్వాసాలకు ప్రతీక అని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నా రు.మహ్మద్ ప్రవక్త, ఇస్లాం బోధించిన మానవత్వం, ప్రేమ,శాంతి,సమానత్వం, దయ,కరుణ,క్షమా గుణాలు ఆనాడు,ఈనాడు,ఏనాటికై నా కూడా ప్రపంచ మాన వాళికి ఆచరణీయం,అనుస రణీయం అని ఎంపీ రవిచంద్ర అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తారని, గౌరవిస్తారన్నారు.మహమూద్ అలీకి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు ప్రధానమైన హోంశాఖ కేటాయించి సముచిత గౌరవం ఇచ్చారన్నారు. ఆయన పదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమం,అభ్యు న్నతికి పలు పథకాలు,కార్యక్ర మాలు ప్రవేశపెట్టి విజయ వంతంగా అమలు చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. కేసీఆర్ సుపరిపాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండి,గంగా-జమున తహజీబ్ సంస్కృతి వెల్లివిరిసిందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00116 రూపాయల ఉచిత సాయం అందించడం ప్రత్యేక గురు కులాల ద్వారా నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందుబాటులోకి తేవడంతో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయన్నారు. అనాథలైన బాలబాలికల కోసం నగరం నడిబొడ్డున నాంపల్లిలో నిజాం కాలంలో కట్టిన "అనీస్- ఉల్-గుర్బా" అధునాతన భవన నిర్మాణా నికి కేసీఆర్ నిధులు విడుదల చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. విదేశాలలో ఉన్నత విద్యన భ్యసించేందుకు ఆసక్తి చూపే యువతకు కేసీఆర్ "చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్"పేరిట 20 లక్షల రూపాయల చొప్పున సాయంతో పాటుగా విమాన ప్రయాణానికి టిక్కెట్ ఉచితంగా అందించారన్నా రు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం కార్లు,వ్యాన్లు,ఆటోలు అందించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో ప్రార్థనా స్థలాల మరమ్మ తులు,ఆధునీకరణకు నిధులు విడుదల చేయడమే కాక పేద వర్గాల వారికి చీరలు,దుస్తులు బహుకరిం చేవారని వివరించారు. సుమారు 10,000మంది ఇమాంలు,మోజన్లకు 5,000 రూపాయల చొప్పున నెలానెల గౌరవ వేతనం ఇచ్చేవారని,ఎల్బీ స్టేడియం లో అధికారికంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు జరిగేదని చెప్పారు.పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా జరుపుకోవా ల్సిందిగా కోరుతూ,అల్లాహ్ అనుగ్రహంతో అందరి జీవితాలు సుఖ సంతోషా లతో,శాంతియుతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈద్-ఉల్-అధా పర్వదినం సందర్భంగా తెలంగాణలోని ముస్లిం సమాజానికి,దేశ,విదే శాలలో నివశిస్తున్న,స్థిరపడిన తెలంగాణ ముస్లింలకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలి

- కలెక్టర్ చిత్రా మిశ్రా
- ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా అమలు చేయాలి
- బక్రీద్ ఏర్పాట్లపై మున్సిపల్, పోలీస్, పశుసం వర్ధక శాఖ అధికారులతో సమీక్ష
- హాజరైన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




కరీంనగర్:మే 27 (తెలంగాణ వాణి ప్రతినిది) జిల్లాలో గురువారం జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో కృషి చేయా లని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లపై మున్సిపల్,పోలీస్,పశు సంవర్ధక శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లా డారు.పండుగ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ముఖ్యంగా స్లాటర్ హౌస్‌ల వద్ద అధికా రులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని,ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచిం చారు.స్లాటర్ హౌస్‌ల నుంచి వెలువడే వ్యర్థాలను నిబం ధనల ప్రకారం సక్రమంగా డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆవులు,దూడల వధ పూర్తిగా నిషేధమని,దీనిపై అధికా రులు అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచిం చారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహిం చాలని,నిబంధనల ఉల్లం ఘనకు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్లాటర్ హౌస్‌ల వద్ద మున్సిపల్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఇతర శాఖల అధికా రులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు వేడుకలు నిర్వహించు కునేలా అన్ని చర్యలు తీసు కుంటామని,ఆవులు,దూడల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కె.మహేశ్వర్,డీపీవో జగదీశ్వర్,జిల్లా పశు వైద్యాధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల





పాల్వంచ, మే 27 (తెలంగాణ వాణి) తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వలననే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ పరిధిలోని పలు డివిజన్ లలో డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. పట్టణ పరిధి నెహ్రూనగర్, 47వ డివిజన్ పరిధిలోని రామానందతీర్థ కాలనీలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కొత్వాల తోపాటు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు కాంగ్రెస్ వలననే ఏర్పడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీల ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, సీరపు సుగుణ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, పి.నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, వై. వెంకటేశ్వర్లు, పెంకె శ్రీను, షేక్ చాంద్ పాషా, తురకా లక్ష్మయ్య, వాసుమల్ల సోమయ్య, వల్లమల్ల వెంకటరత్నం, మిరియాల రవి, శశి, జోషి, గడదేసి ప్రభాకర్, పల్లపోతుల ఉదయశ్రీ, ఘనీని, నజీర్ అహ్మద్, సంకటి శ్రీను, సంకటి వెంకన్న, ఎస్.కె జాకిర్, బండి శ్రీను, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## మూసాపేట ఉడిపి హోటల్‌లో బొద్దింకలు, ఈగలు

**– సీజ్ చేసిన అధికారులు**

**హైదరాబాద్**సీఎంసీ  ఆహార భద్రతా బృందాలు మూసాపేటలోని ఉడుపి ఉపహార్ హోటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో వంటగదిలో బొద్దింకలు, ఈగలు ఉండటం, డ్రైనేజీ జామ్ కావడం, వండిన బిర్యానీ, మంచూరియా, పిండి పదార్థాలను ఫ్రీజర్లో అపరిశుభ్రంగా నిల్వ ఉంచడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడువు ముగిసిన ఫుడ్ లైసెన్స్తో హోటల్ నడుపుతుండటంతో అధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేశారు.

## అత్తాపూర్ జాయ్ ఆసుపత్రిలో ఉద్రిక్తత

**– స్టంట్ వేస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి..**

**– కుటుంబ సభ్యుల ఆందోళన**

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడంటూ అత్తాపూర్ పరిధిలోని ప్రముఖ 'జాయ్ (జూఎ) ఆసుపత్రి' వద్ద మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.?అసలేం జరిగిందంటే..??మధుబన్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు (45) అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు మంచి క్రికెటర్‌గా, బ్యాట్స్‌మెన్‌గా కూడా స్థానికంగా గుర్తింపు ఉంది. కాగా, నిన్న రాత్రి శ్రీనివాసరావుకు అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు మొదట సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.?మరుసటి రోజు (ఈరోజు) ఉదయం తదుపరి వైద్యం నిమిత్తం అత్తాపూర్ లోని జాయ్ (జూఎ) ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు ఆయనకు యాంజియోగ్రామ్ పరీక్ష నిర్వహించగా.. గుండెలో ఎడమ వైపు 90 శాతం, కుడి వైపు 10 శాతం బ్లాక్‌లు ఉన్నట్లు గుర్తించారు. దీనికి చికిత్సలో భాగంగా వైద్యులు గుండెకు స్టంట్ (ాబివనిబి) వేసే ప్రక్రియను ప్రారంభించారు. అయితే, స్టంట్ వేస్తున్న సమయంలోనే శ్రీనివాసరావు అకస్మాత్తుగా మృతి చెందారు.?వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆగ్రహం:?ఆసుపత్రి యాజమాన్యం, వైద్యుల నిర్లక్ష్యం వల్లే శ్రీనివాసరావు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని స్టంట్ పేరిట ప్రాణాలు తీశారని ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకు శ్రీనివాసరావు మృతదేహాన్ని ఆసుపత్రి నుంచి కదిలించేది లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బందిలో ఒకరిపై దాడి జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.?కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు:అప్పటివరకు తమతో ఎంతో యాక్టివ్‌గా ఉన్న శ్రీనివాసరావు అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది. శ్రీనివాసరావుకు 7 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. తండ్రి విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ బాలుడు ఏడుస్తున్న తీరు అక్కడున్న వారిని తీవ్రంగా చలింపజేసింది.?రంగంలోకి దిగిన పోలీసులు ? కేసు నమోదు:?ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు అత్తాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం శ్రీనివాసరావు బంధువులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వారి నుంచి రాతపూర్వక ఫిర్యాదును స్వీకరించి, కేసు నమోదు చేశారు.?ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## కార్పొరేట్ కంపెనీల కోసం పేదల భూములు త్యాగం చేయొద్దు

**– విశాఖ గూగుల్ ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్టుపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళన**

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విశాఖపట్నంలో ప్రతిపాదిత అధానీ గూగుల్ ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్టుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారీ స్థాయిలో భూమి పూజలు నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్ వల్ల నిజంగా స్థానిక ప్రజలకు ఎంత ప్రయోజనం కలుగుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, మంత్రి నారా లోకేష్ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు  పాల్గొనడం ద్వారా భారీ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్న వంశీకృష్ణ గారు, మరోవైపు స్థానిక ప్రజలు, ముఖ్యంగా దళితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనేక వార్తా కథనాల ప్రకారం ప్రజల భూములు లాక్కోవడం జరుగుతోందనే ఆరోపణలు వస్తున్నాయని, కోట్ల రూపాయల విలువైన భూములను అతి తక్కువ ధరలకు కంపెనీలకు అప్పగించడం అన్యాయమని విమర్శించారు."ఆత్మనిర్భర్ భారత్ అంటే మన దేశ యువతకు, చిన్న పరిశ్రమలకు, స్థానిక కంపెనీలకు అవకాశాలు కల్పించడం కావాలి. కానీ విదేశీ లేదా పెద్ద కార్పొరేట్ కంపెనీలకే ప్రయోజనం కలిగేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తే అది ప్రజల ఆత్మగౌరవానికి విరుద్ధం," అని వంశీకృష్ణ  పేర్కొన్నారు.దేశంలోని నిరుద్యోగ యువత, కార్మికులు, చిన్న వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలో, వారి సమస్యలను పక్కన పెట్టి భారీ కార్పొరేట్ సంస్థలకు వేల ఎకరాల భూములు కేటాయించడం బాధాకరమని ఆయన అన్నారు. దళితుల హక్కులను కించపరిచే విధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ప్రజలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు.గూగుల్ ఎఐ డేటా సెంటర్ల వల్ల భవిష్యత్తులో నీటి కొరత, కాలుష్య సమస్యలు, విద్యుత్ వినియోగ భారం పెరిగే ప్రమాదం ఉందని వంశీకృష్ణ గారు హెచ్చరించారు. అమెరికా వంటి దేశాల్లో ఇప్పటికే ఇలాంటి సమస్యలు తలెత్తిన ఉదాహరణలు ఉన్నాయని, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో కూడా అదే పరిస్థితి రాకుండా ముందుగానే సమగ్ర సమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు."అభివృద్ధి పేరుతో ప్రజల భూములు, హక్కులు కోల్పోయే పరిస్థితి రావొద్దు. స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, దళితులు, పేదలు, రైతుల హక్కులను కాపాడే విధంగా మాత్రమే ప్రభుత్వం ముందుకు వెళ్లాలి," అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు పేర్కొన్నారు.ప్రజా హక్కుల పరిరక్షణ కోసం తాను ఎప్పటికప్పుడు పోరాడుతానని, ప్రజల తరఫున నిరంతరం గళమెత్తుతానని వంశీకృష్ణ  స్పష్టం చేశారు

## చిలకలగూడలో పోలీసుల అవగాహనా కార్యక్రమాలు

**హైదరాబాద్** జాగృత్ హైదరాబాద్ సురక్షిత్ హైదరాబాద్ లో భాగంగా ఈరోజు చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నామాల గుండు చౌరస్తాలో వివిధ రకాల సైబర్ నేరాల గురించి మరియు సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఎవరు కూడా గుర్తుతెలియని వ్యక్తులు పంపిన మెసేజ్లకు గాని, లింక్స్ కు గాని, వీడియో కాల్స్ కు కానీ స్పందించరాదు.

మీ యొక్క వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ అకౌంట్ నెంబర్లను, ఆధార్ కార్డు నెంబర్లను, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు నెంబర్లను మరియు ఓటీపీలను ఎవరు కూడా గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోరాదు, గుర్తుతెలియని వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదు, డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడ చట్టంలో లేదు కనుక  డిజిటల్ అరెస్టు అని ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయండి, డబ్బులు ఇతర అకౌంట్లకు పంపేటప్పుడు లేదా ఏదైనా లింకును ఓపెన్ చేసి వివరాలు అప్డేట్ చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి, అది సైబర్ నేరానికి దారి తీయవచ్చు, ఎవరైనా ఇట్టి సైబర్ నేరాలతో మోసపోతే వెంటనే గోల్డెన్ అవర్లో 1930 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేస్తే జీరో ఎఫైర్ నమోదు అవుతుంది, ఆ తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్ కి జీరో ఎఫైర్ ట్రాన్స్ఫర్ చేయబడుతుంది, మరియు మీ యొక్క వివరాలను సేకరించిన తర్వాత కోర్టు నిబంధన నిబంధనల ప్రకారము పోగొట్టుకున్న డబ్బులను బాధితులకు ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో చిలుకలగూడ ఏసీపీ కే.శశాంక్ రెడ్డి, చిలకలగూడ ఎస్సై అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్ కు దారి లేక రోగి ప్రాణాలు గాల్లోకి..

**సికింద్రాబాద్..** బోయిన్ పల్లి అంబేద్కర్ నగర్ లో అమానుష సంఘటన చోటు చేసుకుంది.పోచయ్య అనే 60 ఏళ్ల వృద్ధుడికి గుండె సంబంధిత సమస్య రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ కు సమాచారం అందించడంతో హుటాహుటిన అంబులెన్స్ అతని ఇంటికి చేరుకుంది.అతని ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో రహదారికి ఇరువైపులా మార్కెట్ కు సంబంధించిన కూరగాయలు రవాణా చేసే ఇతర వాహనాలు నిలిపి ఉండడంతో అంబులెన్స్ కు దారి లేక అక్కడే చిక్కుకుంది.

దాదాపు గంటసేపు అక్కడే  అంబులెన్స్ చిక్కుకోవడంతో పోచయ్య పరిస్థితి క్షీణించడంతో గుండెపోటు వచ్చి అంబులెన్స్ లోని ప్రాణాలు కోల్పోయాడు.అంబులెన్స్ బయటకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో అంబులెన్స్ లో ఉన్న పోచయ్య చనిపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోయిన్ పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించారు.రహదారి పొడవునా వాహనాలు నిలపడంతో అంబులెన్స్ బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై ధర్నా చేస్తున్న స్థానికులను పోలీసులు సర్ది చెప్పి పంపించి వేశారు. ఈ ఘటనపై తిరుమలగిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎంపీ అర్వింద్ ధర్మపురికి త్వరలో కీలక పదవి !

బీజేపీ ఫైర్ బ్రాండ్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురికి త్వరలో కీలక పదవి దక్కనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. జూన్ నెలలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ విస్తరణ, పార్టీ సంస్థాగత మార్పుల్లో అర్వింద్ పేరు రేసులో ఉంది. గతంలో రెండు సార్లు చేతిదాకా వచ్చి చేజారిన పదవి.. ఈ సారైనా దక్కుతుందా అని అనుచరులు గంపెడాశలు పెట్టుకున్నారు. బండి సంజయ్ కుటుంబ వివాదాల నేపథ్యంలో తెలంగాణ కోటాలో అర్వింద్‌కు ప్రాధాన్యత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి పదవి కంటే తెలంగాణ బీజేపీ స్టేట్ చీఫ్ పోస్ట్ దక్కితేనే పార్టీని అధికారంలోకి తేవడం సులువని అర్వింద్ భావిస్తున్నారు. ప్రతిపక్షాలకు కౌంటర్లు ఇస్తూ నేషనల్ ఫిగర్‌గా మారిన అర్వింద్‌కు ఏ పదవి దక్కుతుందోనని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొన్నది.

## బాల్క సుమన్‌పై పోలీసులకు పిర్యాదు

**హైదరాబాద్** బాల్క సుమన్ పై ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ అబిడ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.  బీఆర్ఎస్ నేత, మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్  చేసిన రెచ్చగొట్టే, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు తగలబెట్టాలని, రైల్వే లైన్లు అడ్డుకోవాలని, హింసాత్మక చర్యలకు పాల్పడాలని ప్రజలను ప్రేరేపించే విధంగా చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమైనవి. ఇటువంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించే అవకాశం ఉంది. ప్రజలను రెచ్చగొట్టి చట్ట విరుద్ధ చర్యలకు ప్రేరేపించిన బాల్క సుమన్పై వెంటనే కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని అబిడ్స్ పోలీసులను డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని పిర్యాదు లో పేర్కొన్నారు.

## పలు మార్కెట్ యార్డులో భారీ వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం

**పెద్దపల్లి** పెద్దపల్లి మార్కెట్ యార్డులో భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయింది. తూకానికి సిద్ధంగా ఉన్న మక్కల బస్తాల్లోకి వర్షపునీరు చేరింది. మక్కలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు, జగిత్యాల జిల్లా మెట్పల్లి వ్యవసాయ మార్కెట్లో ధాన్యం, మక్కలు తడిచిపోయ్యాయి. ఆ ధాన్యం, మక్కలను ఆరబోసుకుంటూ రైతులు అవస్థలు పడుతున్నారు. మెట్పల్లి మార్కెట్లో 4 వేల క్వింటాళ్ల మక్కలు, 6 వేల క్వింటాళ్ల ధాన్యం ఉన్నట్లు సమాచారం. కరీంనగర్ జిల్లా చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో కుడా ధాన్యం తడిసిపోయింది. నెలరోజులుగా ధాన్యం విక్రయానికి ఎదురుచూస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల బీభత్సంతో పెంచాలపల్లిలో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.

## తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 24 గంటలు

**తిరుమల** తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 24 గంటలు సమయం పడుతోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండింది. శ్రీవారి దర్శనం కోసం శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 89,404 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4 కోట్లు వచ్చింది. శ్రీవారికి తలనీలాలు 44,234 మంది భక్తులు సమర్పించారు.

## బండి భగీరథ్ను కస్టడీలోకి తీసుకోనున్న పోలీసులు

బండి భగీరథ్ను పోలీసులు కస్టడీలోకి తీసుకోనున్నారు. వైద్యపరీక్షలు నిర్వహించాక బండి భగీరథ్ను మూడ్రోజులపాటు ప్రశ్నించనున్నారు. కూకట్పల్లి డీసీపీ రితిరాజ్ ఆధ్వర్యంలో బాలిక, ఆమె తల్లి వాంగ్మూలం ఆధారంగా విచారించనున్నారు. పోక్సో కేసులో చర్లపల్లి జైలులో బండి భగీరథ్ రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

## పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు

**హైదరాబాద్** హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, కూకట్పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట, బాచుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం పడింది.ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. కొల్చారం, వెల్దుర్తి, మండలాల్లో భారీ వర్షానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లోధాన్యం తడిసిపోయింది. సంగారెడ్డిలో వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం వల్ల స్థానికుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మహబూబ్నగర్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**– ఎబివిపి బషీర్బాగ్ నగర కార్యదర్శి దండగుల సురేందర్**




**హైద్రాబాద్** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బషీర్బాగ్ నగర కార్యదర్శి దండగుల సురేందర్ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాల లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల అమలును కచ్చితంగా చేపట్టాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేసి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మోహినీ రూపంలో మురిపించిన శ్రీ గోవిందరాజస్వామి

**సమ్మోహన అవతారంలో భక్తులకు అభయప్రదానం చేసిన గోవిందుడు**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన బుధవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు పల్లకిపై మోహినీ అవతారంలో విహరించి భక్తులను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ పల్లకీ ఉత్సవం భక్తి పారవశ్యంతో సాగింది. గోవింద నామస్మరణలతో మారుమోగిన మాడవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్నారు.అమృతాన్ని ప్రసాదించిన మోహినీ అవతారంసురులను రక్షించి ధర్మాన్ని స్థాపించిన శ్రీహరిమోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో అత్యంత రమణీయంగా వర్ణించబడింది. అమృతం కోసం సురాసురులు క్షీరసాగర మథనం చేయగా, అమృత విభజనలో కలహం చెలరేగింది. అప్పుడు శ్రీమహావిష్ణువు మోహినీ రూపంలో అవతరించి అసురులను సమ్మోహితులను చేసి దేవతలకు అమృతాన్ని అందించాడు. ధర్మరక్షణ కోసం దివ్య మాయారూపంలో అవతరించిన శ్రీహరి, ఈ మోహినీ అవతారంతో భక్తులకు లోకక్షేమ సందేశాన్ని అందించారు.స్నపన తిరుమంజనంలో ఆధ్యాత్మిక వైభవంఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేసి విశేష పూజలు నిర్వహించారు.

## వివాహేతర సంబంధం నేపథ్యంలో కన్న కొడుకుల హత్య

**– తల్లికి జీవిత ఖైదు**



**చిత్తూరు** చిత్తూరు జిల్లా రామకుప్పంలో కసాయి తల్లికి కఠినమైన శిక్షనే పడింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న ఇద్దరు కన్న కొడుకులను చంపిన తల్లికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2017 సెప్టెంబర్ 9న రామకుప్పం మండలం కవ్వంపల్లిలో జరిగిన ఘటనకు 9 ఏళ్ల తర్వాత తీర్పు వెలువడింది. 6 ఏళ్లు, 3 ఏళ్ల ఇద్దరు కొడుకులను హత్య చేసిన తల్లి పవిత్ర జీవిత ఖైదిగా మారింది. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం కవ్వంపల్లికి చెందిన సి.వేమారెడ్డి, సి.పవిత్ర దంపతులకు పెళ్ళై ఇద్దరు పిల్లలు ఉన్నారు. వేమారెడ్డి ఇంటి లో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న వేమన్నతో పవిత్ర సన్నిహితంగా మెలుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పవిత్ర ట్రాక్టర్ డ్రైవర్ వేమన్న మధ్య రిలేషన్షిప్ ఏర్పడింది. ఇద్దరి మధ్య బంధం విడదీయరానిదిగా మారింది. పవిత్ర వేమన్నతో కలిసి ఉండాలని భావించింది. ఇంటిని విడిచి ట్రాక్టర్ డ్రైవర్ వేమన్న వెంట తిరుమలకు వెళ్ళిపోయిన పవిత్రను తిరిగి ఇంటికి పిలిపించిన పెద్దలు సర్ది చెప్పి అప్పట్లో పంచాయితీ చేశారు. సంసారంలో సర్దుకుపోవాలని చెప్పారు. దీంతో పవిత్ర భర్త ఇంటికి చేరగా ప్రియుడు వేమన్న బెంగుళూరుకు వెళ్ళిపోయి అక్కడ ఉద్యోగం చేసుకుంటూ ఉండిపోయాడు.అప్పుడప్పుడు కవ్వంపల్లికి వస్తున్న వేమన్నతో పవిత్ర కలుస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే పవిత్ర ఇద్దరు పిల్లలు వేమన్న తో రిలేషన్షిప్ కంటిన్యూ చేసేందుకు అడ్డుగా ఉన్నారని బావించింది. ఇద్దరు పిల్లలను చంపేసి వేరే జీవితం మొదలు పెట్టాలని అనుకొని ప్లాన్ చేసి అమలు చేసారు. ఇద్దరూ కలిసి దారుణానికి ఒడిగట్టారు. ఈ మేరకు 2017 సెప్టెంబర్ 9న అంగన్వాడీ సెంటర్ లో ఉన్న ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకొచ్చారు. ఈ మేరకు పవిత్ర తన ఇద్దరు పిల్లల గొంతుకు నైలాన్ తాడును బిగించి ఫ్యాన్ కి ఉరి వేసి అతి దారుణంగా చంపేసింది. అనంతరం చనిపోయిన ఇద్దరు పిల్లలను మంచం మీద ఉంచి ఇంటిలో ఉన్న రూ. 3వేలు తీసుకుని వేమన్న వెంట పవిత్ర వెళ్లిపోయింది.ఇంటికి వచ్చిన పవిత్ర భర్త వేమారెడ్డి ఇంటిలోని ఒక రూమ్ లో విగత జీవులై పడిఉండడంతో రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న అప్పటి రామకుప్పం ఎస్.ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ నెంబర్ 45/2017 జ/ాంవఇ 174 అభీఖఅ కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగం గానే 2017 సెప్టెంబర్ 13న రామకుప్పం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన పవిత్ర, వేమన్న లు నేరాన్ని అంగీకరించారు. 174 అభీఖఅ కింద నమోదు చేసిన కేసును 302 తీ/ఽ 34 ఎఖఅ, ాంవఇ. 109 జీనిట 120 (ఎ) ఎఖఅ కింద మార్చారు. అప్పటి కుప్పం ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఇన్వెస్టిగేషన్ అధికారిగా కేసు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. అప్పట్లో అరెస్ట్ అయి రిమాండ్ కు వెళ్లిన పవిత్ర, వేమన్న కేసులో ఎట్టకేలకు దాదాపు 9 ఏళ్ల తర్వాత తీర్పు వెల్లడైంది.మంగళవారం చిత్తూరు జిల్లా 9వ అదనపు కోర్టు కేసు విచారణ ముగించి తీర్పును ప్రకటించింది.

సొంత కొడుకులను హత్య చేసిన నేరాన్ని ఆధారాలతో రుజువు చేయడంతో కేసులో ం1గా ఉన్న సి.పవిత్ర కు జీవితకాల కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానాను కోర్టు విధించింది. జరిమానా కట్టలేని పక్షంలో మరో మూడు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పును వెలువరించింది. ఈ కేసులో ం2 గా వేమ్మన్నను నిర్దోషి గా తేల్చింది. విడుదల చేయాలని న్యాయమూర్తి తీర్పునివ్వడంతో 25 ఏళ్ల పవిత్ర జైలు పాలైంది.కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి రామకుప్పం ఎస్.ఐ. సురేష్ బాబు, కుప్పం ఇన్స్పెక్టర్ ఎం.రాజశేఖర్, అడిషనల్ పి.పి శరవణ కుమార్, కోర్టుకు సాక్షాలను సకాలంలో హాజరు పరచిన కోర్ట్ కానిస్టేబుల్ కార్తీక, ఖాదర్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇంచార్జ ఇన్స్పెక్టర్ మనోహర్ లను చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

## హైదరాబాద్లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం

**– ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణానికి స్థలాల పరిశీలన**

**హైదరాబాద్** పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. తొలి విడతలో హైదరాబాద్ నగరంలో లక్ష ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి అజారుద్దీన్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో కలిసి నాంపల్లి, మలక్పేట్, బహదూర్పురా నియోజకవర్గాల్లో ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కుల్సుంపురా, అఫ్జల్ సాగర్ ప్రాంతాలతో పాటు కాలదేరా, గడ్డియన్నారం ప్రాంతాల్లో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను కూడా పరిశీలించారు. వినియోగంలో లేని ప్రభుత్వ భూములు, భవనాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించి పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. నగరంలో నివాస సమస్యను తగ్గించడంతో పాటు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించేందుకు ఎల్ఐజీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. తొలి విడతలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని అవసరమైన స్థలాల గుర్తింపు, ప్రణాళికలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులు చర్యలు చేపడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## గోవుల ఆక్రమ రవాణ నివారణకు చెక్ పోస్టులు




**మహబూబ్ నగర్** బక్రీద్ పండుగ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణా నివారణకు కోయిలకొండ ఎక్స్ రోడ్ చెక్పోస్ట్ వద్ద  పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహబూబ్నగర్ వన్టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య  కోయిలకొండ ఎక్స్ రోడ్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్పోస్టు సందర్శించి తనిఖీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణా నివారణకు పోలీస్ శాఖ, పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ చెక్పోస్ట్ వద్ద పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు మరియు పోలీస్ శాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

# 'కాటాలన్' జర్నీ నాకెంతో ప్రత్యేకం



"'పుష్ప' తర్వాత అన్ని భాషల నుంచీ అవకాశాలు వస్తున్నాయి. ఈ సినిమాలో నా పాత్ర పేరు 'మారి'. కథలో కీలకంగా ఉంటుంది. చాలా సంతృప్తినిచ్చిన పాత్ర. ఇప్పటివరకూ ఇలాంటి వైరైటీ పాత్రను నేను చేయలేదు. ఈ కథ విన్నప్పుడు చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. ఇందులో ఒక పాట కూడా చేశాను. 'కాటాలన్' జర్నీ నాకెంతో ప్రత్యేకం' అని నటుడు సునీల్ అన్నారు. ఆంటోని వర్గీస్ ప్రధాన పాత్ర పోషించిన యాక్షన్ థ్రిల్లర్ 'కాటాలన్'.పాల్ జార్జ్ ఈ చిత్రానికి దర్శకుడు. క్యూబ్స్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై షరీఫ్ ముహమ్మద్ నిర్మించిన ఈ చిత్రం పానిండియా స్థాయిలో ఈ నెల 28న విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సునీల్ మాట్లాడారు. ఇంకా ఆజాద్, నటులు కబీర్ దుహాన్, హరీశ్‌శంకర్ కూడా మాట్లాడారు. దుషార విజయన్, పార్థ్ తివారీ, జగదీష్, సిద్ధిక్, ఈ సినిమాలో ఇతర పాత్రధారులు.

## ఏ ప్రాంతానికి వెళ్లినా స్థానిక భాషలో
# మాట్లాడటానికే ప్రయత్నిస్తా: శ్రీలీల



టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల ఇండస్ట్రీలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే తన అద్భుతమైన డాన్స్, చలాకీతనంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినప్పటికీ, ఈ అమ్మడికి టాలీవుడ్‌తో పాటు ఇతర పరిశ్రమల్లోనూ వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ 'ఐ-55' ప్రాజెక్ట్‌తో పాటు, బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది.

భాషా భేదాలు లేకుండా ఇండియన్ సినిమాలో దూసుకుపోతున్న శ్రీలీల... తాజాగా భాష, సంస్కృతిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయడంపై ఆమె మాట్లాడుతూ.. "నేను ప్రతి భాషను ఎంతో గౌరవిస్తాను. ప్రస్తుతం నాలుగు, ఐదు భాషల్లో ప్రాజెక్టులు చేస్తున్నాను. నేను ఏ కొత్త ప్రాంతానికి వెళ్లినా, స్టేజ్ పైన ఉన్నంతసేపూ అక్కడి స్థానిక భాషలోనే మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. ఆ ప్రాంత ప్రజలకు, వారి సంస్కృతికి నేను ఇచ్చే కనీస గౌరవం అది" అని స్పష్టం చేసింది. పబ్లిక్ ఈవెంట్స్‌లో స్థానిక భాషలో మాట్లాడటం వల్ల ప్రేక్షకులకు, సెలబ్రిటీలకు మధ్య ఉన్న దూరం తగ్గి, ఒక మంచి అనుబంధం ఏర్పడుతుందని శ్రీలీల అభిప్రాయపడింది. ఇది కేవలం సినిమా పబ్లిసిటీ కోసం చేసే పని కాదని, మనకు గుర్తింపునిచ్చిన ఆయా ప్రాంతాల ఐడెంటిటీని గౌరవించడమేనని తెలిపింది.

# థ్రిల్‌కి గురిచేసే త్రికాల



**సనాతన ధర్మంలో దాగివున్న రహస్యాల ఆధారంగా రూపొందిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ 'త్రికాల'. శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రధారి. మణి తెల్లగూటి దర్శకుడు. రాధిక, శ్రీనివాస్ నిర్మాతలు. ఈ నెల 28న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయని, అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమా రూపొందిందని, సంస్కృతి, ఆధ్యాత్మికత, థ్రిల్ అంశాల కలబోత ఈ సినిమా అని మేకర్స్ చెబుతున్నారు. మాస్టర్ మహేంద్రన్, అజయ్, ఆమని, సాహితి అవంచ, ప్రభాకర్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పవన్ చెన్న, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, సమర్పణ: చాగంటి ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పీ.**

# నిను వదిలి నేనెటూ కదలనే..



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీగౌరి ప్రియ జంటగా నటిస్తున్న యువతరం ప్రేమకథ 'చెన్నై లవ్‌స్టోరీ'. రవి నంబూరి దర్శకుడు. 'బేబీ' దర్శకుడు సాయిరాజేశ్ కథ అందించి, ఎస్‌కేఎన్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మణిశర్మ సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం విదితమే. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను హైదరాబాద్‌లో మేకర్స్ విడుదల చేశారు.'వదలనే.. నిను వదలనే.. నిను వదలనే.. నిను వదిలి నేనెటూ కదలనే..' అంటూ సాగే అనంతశ్రీరామ్ రాసిన ఈ పాటను అగ్ర సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆయనతోపాటు సంగీత దర్శకులు మాధవపెద్ది సురేశ్, కల్యాణి మాలిక్, అనూప్ రూబెన్స్, హరి గౌర, మార్క్ కె.రాబిన్, సింజిత్ యెర్రమల్లి, చేతన్ భరద్వాజ్, స్వీకర్ అగస్తీ, సురేష్ బొబ్బిలి, వివేక్‌సాగర్, శ్రీచరణ్ పాకాల ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి విషెస్ చెప్పారు. 'మణిశర్మ ఈ సినిమాకు అద్భుతమైన ఏడు మెలొడీ సాంగ్స్ ఇచ్చారు.హార్ట్ బ్రేకింగ్ సిట్యువేషన్‌లో ఈ పాట వస్తుంది. డైరెక్టర్ రవి నంబూరి డిఫరెంట్ అప్రోచ్‌తో పాటను చిత్రీకరించారు. కిరణ్ అబ్బవరం అద్భుతంగా నటించారు. గౌరిప్రియ అయితే ప్రాణం పెట్టింది' అని నిర్మాత సాయిరాజేశ్ తెలిపారు. ఈ పాట సిట్యువేషన్‌ని దర్శకుడు చెబుతుంటే కళ్లు చమర్చాయని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. ఇంకా శ్రీగౌరి ప్రియ, సహ నిర్మాత ధీరజ్ మొగిలినేని కూడా మాట్లాడారు.

# పెద్దిగా చరణ్ విశ్వరూపం చూస్తారు



' 'పెద్ది' 40ఏండ్ల క్రితం విజయనగరంలో జరిగే కథ. అప్పటి విజయనగరాన్ని చూపించాలి. అదంతా ఒక ఇమేజినేషన్. రిఫరెన్స్ కోసం కొన్ని ఇమేజస్ తీసుకొని పకడ్బందీగా వర్క్ చేశాం. క్లాక్ టవర్, వీధులు, షుగర్ ఫ్యాక్టరీ.. ఇలా ప్రతి అంశాన్నీ పరిశీలనాత్మకంగా నిర్మిస్తూ వెళ్లాం. కొండ ప్రాంతాలు, అక్కడి ప్రజలు, వార్డ్రోబ్ స్టైల్.. ఇలా ప్రతీది ఆర్గానిక్‌గా డిజైన్ చేశాం. 40ఏండ్ల నాటి వాతావరణాన్ని ఆవిష్కరించడం కోసం ఓ సరికొత్త టింట్‌ని ట్రై చేశాం. రియలిస్టిక్ ఫీల్ ఉన్న విజువల్స్ 'పెద్ది'లో కనిపిస్తాయి' అని ప్రముఖ ఛాయాగ్రహకుడు ఆర్.రత్నవేల్ అన్నారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా రానున్న పానిండియా చిత్రం 'పెద్ది'కి ఆయన ఛాయాగ్రహణం అందించారు. జూన్ 4న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా 'పెద్ది' విశేషాలను మంగళవారం విలేకరులతో రత్నవేల్ పంచుకున్నారు. 'ఎడిటింగ్ సెషన్ తర్వాత, రామ్‌చరణ్‌కీ, నాకూ నేషనల్ అవార్డ్స్ వస్తాయని డైరెక్టర్ బుచ్చిబాబు అన్నారు.చాలా ఆనందం అనిపించింది. బుచ్చిబాబు సినిమాను అద్భుతంగా తెరపైకి తెచ్చాడు. సినిమాలో వచ్చే సెకండ్ క్రికెట్ మ్యాచ్ కథలో కీలకం. ఆ ఎపిసోడ్ చేయడం కాంప్లికేటెడ్‌గా అనిపించింది. అది కేవలం మ్యాచ్ మాత్రమే కాదు. కథకు మలుపు. ఆ మ్యాచ్‌ని రాత్రిపూట షూట్ చేయమని బుచ్చిబాబుకి సూచించాను. 80ల్లో ఫ్లడ్‌లైట్ మ్యాచ్‌లు జరిగేవి. ఆ ఫీల్ కోసం నైట్ షూట్ పెట్టించా. నిజంగా అద్భుతంగా వచ్చింది. తెరపై చూస్తున్నప్పుడు అది క్రికెట్ మ్యాచ్‌లా అనిపించదు. రెండు జట్ల మధ్య యుద్ధంలా అనిపిస్తుంది' అని తెలిపారు రత్నవేల్. ఇంకా చెబుతూ 'ఇక కుస్తీపోటీల కోసం రామ్‌చరణ్ నిజంగా పహిల్వాన్‌లా మారారు. ట్రైలర్‌లో చూస్తే ఆయన ప్రతి మజిల్ కూడా డీటైల్‌గా కనిపిస్తుంది. హనుమంతుడి రిఫరెన్స్‌తో వచ్చే ఒక సీక్వెన్స్ ఉంది. ఆ సీక్వెన్స్ కోసం ప్రత్యేకమైన లైటింగ్ డిజైన్ చేశాను. దాంతో రామ్‌చరణ్‌లో ఆడియన్స్ హనుమంతుడ్ని చూస్తారు. థియేటర్లలో ఆ సీన్ వచ్చినప్పుడు గూజ్‌బంప్స్ ఖాయం. ఇక చివరి 30 నిమిషాలైతే ప్రేక్షకుల్ని కదిలిస్తుంది. మొత్తంగా ఇందులో రామ్‌చరణ్ విశ్వరూపం చూస్తారు' అని రత్నవేల్ అన్నారు.

# నాని కెరీర్‌లోనే 'ఆయా షేర్' రికార్డ్



'ది ప్యారడైజ్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు అగ్ర హీరో నాని. 'దసరా'ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా విడుదలైన ఈ సినిమాలోని తొలి పాట 'ఆయా షేర్' నేటికీ సంచలనాలు సృష్టిస్తూనే ఉన్నదని మేకర్స్ తెలిపారు.తాజాగా ఈ పాట కేవలం తెలుగు వెర్షన్‌లోనే 150 మిలియన్ వ్యూస్, 1.6 మిలియన్ లైక్స్ సాధించి, నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన పాటగా నిలిచిందని, సోషల్ మీడియానూ, పబ్లిక్‌ని ఈ పాట షేక్ చేస్తున్నదని మేకర్స్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పాటలో శ్రీకాంత్ ఓదెల సృష్టించిన రఫ్ అండ్ రస్టిక్ ప్రపంచం, నాని పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డాన్స్ మూమెంట్స్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయని, అనిరుధ్ ఎనర్జిటిక్ బీట్ పాటను మరో స్థాయికి తీసుకెళ్లగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం, జంగిరెడ్డి, అర్జున్ చాందీ గానం ఈ పాటకు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయని మేకర్స్ అంటున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com